


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:267 గురువారం 20-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## కరుణ, శాంతి, కర్మ అనే అంశాలపై
# ప్రతి ఒక్కరూ ఆలోచించాలి: ప్రధాని మోదీ






- భుజ్ భూకంపం సమయంలో సత్యసాయి బాబా చేసిన సేవలను మరువలేను: ప్రధాని మోదీ
- సత్యసాయి బోధించారు... చదివించారు... సేవలందించారు: సీఎం చంద్రబాబు
- మానవ సేవే మాధవ సేవ అని ఆచరించారు : సీఎం
- శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్
- శ్రీసత్యసాయి ఉత్సవాలను పురస్కరించుకుని రూ.100 విలువైన స్మారక నాణేన్ని విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

**పుట్టపర్తినుండి లక్ష్యం ప్రధాన ప్రతినిధి, నవంబర్ 19:** సేవ పరమో ధర్మః అనేది మన మూల జీవన విధానంలోనే ఉందని... లవ్ ఆల్ సర్వ్ ఆల్ అని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించారని... బోధించడమే కాకుండా తాను ఆచరించడంతో పాటు ఆయన సంస్థలూ అదే పాటించేలా శ్రీ సత్యసాయి బాబా అందరిలోనూ స్ఫూర్తి నింపారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జయంత్యుత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరయ్యారు. వీరితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ సహా పయ్యావుల, సవిత, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేశారు. సత్యసాయి స్మారక తపాళా బిళ్లల్ని ప్రధాని, సీఎం ఆవిష్కరించారు. మొదట శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి చేరుకున్న ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికారు. ఆ తర్వాత కుశ్వంత్ హాల్లో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ..."సత్యసాయి బాబా మన మధ్య భౌతికంగా లేనప్పటికీ ఆయన స్థాపించిన సంస్థలు గ్రామీణ అభివృద్ధి, ప్రజలకు వైద్యం లాంటి సేవల్ని అందిస్తున్నారు. శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవటం మనకు ఓ వరం. బాబా పాటించిన ప్రేమ, సేవ భావన ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తోంది. బాబా జీవితమే వసుధైక కుటుంబకం అనే భావనతో ఉండేది. మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం. కోట్ల మంది బాబా భక్తులు దేశవ్యాప్తంగా మానవ సేవే మాధవ సేవ అని భావించి సేవలు అందిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి వైపరీత్యం వచ్చినా శ్రీసత్యసాయి సేవా దళ్ సభ్యులు ప్రజలకు సేవలందిస్తున్నారు. భుజ్ భూకంపం సమయంలో సేవాదళ్ చేసిన సేవలు నాకు బాగా గుర్తున్నాయి. 3 వేల కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చారు. వైద్యం ఉచితంగా అందిస్తున్న సంస్థలను బాబా నిర్మించారు. సుకన్య సమృద్ధి యోజన కోసం వేల మంది బాలికలకు ఆర్థిక సాయం అందిస్తోంది ట్రస్టు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 4 కోట్లకు పైగా సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు ఉన్నాయి. రూ. 3.25 లక్షల కోట్లకు పైగా నిధులు ఈ ఖాతాల్లో ఉన్నాయి. వారణాసి ఎంపీగా అక్కడ 27 వేల మంది బాలికలకు సుకన్య సమృద్ధి యోజన కింద నిధులు జమ చేయించాను. సోషల్ సెక్యూరిటీ కవరేజ్ కోసం దేశంలో చాలా పథకాలను ప్రారంభించాం. వీటిపై విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. శ్రీసత్యసాయి ట్రస్టు తరపున వంద గిర్ జాతి గోవులను పేదవారికి నా చేతుల మీదుగా అందించటం సంతోషంగా ఉంది. పేద ప్రజల జీవితాలు ఈ గోవుల ద్వారా పెను మార్పు వస్తుంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా వారణాసిలో 480కి పైగా గిర్ జాతి ఆవులను పేదవారికి అందించాం. ఇప్పుడు వెయ్యికి పైగా గిర్ ఆవులు ఆ ప్రాంతంలో తయారు అయ్యాయి. రువాండాలో 200కు పైగా గిర్ ఆవులు ఉన్నాయి. గోవుల దానం లాంటి సంప్రదాయం అక్కడ కూడా ఉంది. గోసంపద ద్వారా పాల ఉత్పత్తి, పోషకాహారం, సోషల్ ఇమ్యూనిటీ లాంటివి పెరుగుతాయి. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళ్తోంది. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం. వోకల్ ఫర్ లోకల్ అనే మంత్రాన్ని అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను. స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తే ఆత్మనిర్భర్ భారత్ తయారైనట్టే. శ్రీ భగవాన్ సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాల ద్వారా ముందుకు వెళ్లాలి. "అని ప్రధాన మంత్రి సూచించారు.

## మెడికల్ సీట్ల కేటాయింపు
# ప్రకటనవిధానంలోమార్పు

- మొదట ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- పీజీ సీట్ల ప్రవేశాలకు అమలు చేయనున్న హెల్త్ యూనివర్శిటీ

**అమరావతి, నవంబర్ 19 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్రంలోని వివిధ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల తుది జాబితాలను ప్రకటించే ముందు ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అధికారులను ఆదేశించారు. తద్వారా అర్హులైన విద్యార్థులు సీట్లు పొందకుంటే వారు యూనివర్శిటీకి తమ అభ్యంతరాలను తెలియజేసే అవకాశం కలుగుతుందని మంత్రి వివరించారు. ఇటీవల ముగిసిన గవర్నమెంట్ కోటా ఎంబిబిఎస్ ప్రవేశాల జాబితాల ప్రకటన తుదిదశలో కొందరు విద్యార్థులు తమకన్నా నీట్ (%చీజుజు%) పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన వారికి సీట్లు కేటాయించారని అభ్యంతరాలు తెలిపారు. దానికి కారణమైన సాంకేతిక లోపాలను గుర్తించి విశ్వవిద్యాలయ అధికారులు తగు సవరణలు చేయటం జరిగింది. తత్ఫలితంగా సీట్లు పొందినట్లుగా ప్రకటించబడిన వారు ప్రవేశార్హత కోల్పోయి నిరాశకు గురైన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలు మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి రాగా, నివారణోపాయంగా మొదట ప్రొవిజనల్ జాబితాలు ప్రకటించి, వాటిపై అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిశీలించిన తర్వాతే తుది జాబితాలను విడుదల చేయాలని ఆదేశించారు. అభ్యంతరాలను స్వీకరించడానికి తగు సమయం ఇవ్వాలని కూడా మంత్రి ఆదేశించారు.మంత్రి ఆదేశాలతో ప్రస్తుతం జరుగుతున్న పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ మొదటగా ప్రొవిజనల్ జాబితాలు ప్రకటిస్తుంది. బిడిఎస్, ఇతర కోర్సుల ప్రవేశాలకు కూడా ఈ విధానాన్ని అవలంబిస్తారు.

## కలిసొచ్చిన నాయకత్వం...
# తరలొచ్చిన పెట్టుబడులు

- ఏపీ 'టెక్స్ టైల్స్'కు మంచిరోజులు
- నూతన పాలసీతో ఏపీ వైపు పెట్టుబడిదారుల చూపు
- విశాఖ సమ్మిట్ తో పెట్టుబడుల వెల్లువ
- అయిదేళ్ల పెట్టుబడుల టార్గెట్ లో 43 శాతం రాక
- సమర్థ నాయకత్వం వల్లే సాధ్యం : మంత్రి సవిత




43 శాతం పెట్టుబడులు విశాఖ సమ్మిట్ లోనే రావడం విశేషం.

**అమరావతి, నవంబర్ 19 (లక్ష్యం ప్రతినిధి) :** రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కోసం సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ ఇటీవల విశాఖలో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ఓ ఉదాహరణ. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భౌగోళిక పరిస్థితులు, సమర్త నాయకత్వంతో ఏపీకి పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఈ సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ఇన్వెస్టర్లు ఆసక్తి చూపారు. వాటిలో రూ.4,381.38 కోట్లు ఏపీ టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఎనిమిది మంది ఇన్వెస్టర్లు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందాలతో టెక్స్ రంగంలో కొత్తగా 6,460 ఉద్యోగాలు ప్రత్యక్షంగా రానున్నాయి. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన టెక్స్ టైల్స్ రంగానికి ఈ పెట్టుబడులు పునరుత్తేజం కలిగించేవే. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, సవిత కృషితో టెక్స్ టైల్స్ రంగంలో పూర్వ వైభవం నెలకొందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. 2024-29 నూతన టెక్స్ టైల్స్ పాలసీ టార్గెట్ లో

**ఆ 5 ఏళ్లలో 'టెక్స్ టైల్స్' కుదేల్**

దేశ, రాష్ట్రాభివృద్ధిలో పరిశ్రమలు చాలా కీలకం. కాని, గత జగన్ ప్రభుత్వ హయాంలో సరిదిద్దుకోలేని తప్పిదాలు ఫలితంగా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. 2019-24 మధ్య సరైన ప్రోత్సాహకాలు, అప్పటి ప్రభుత్వ విధానాల కారణంగా ఉన్న పరిశ్రమలు తరలిపోగా, కొత్త పరిశ్రమల ఏర్పాటు ఊసేలేదు.

## చట్టాలపై అవగాహనతో లైంగిక వేధింపుల్ని అరికడదాం..




- పోష్ యాక్టు అమలుపై బలమైన ప్రణాళికతో మహిళా కమిషన్
- శ్రీకాకుళంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**శ్రీకాకుళం,నవంబరు,19:లక్ష్యం ప్రధాన ప్రతినిది**

లైంగిక వేధింపుల చట్టాల పై మహిళలు అవగాహన చెందాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. పోష్ (ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్) చట్టం పటిష్ఠ అమలుకు బలమైన ప్రణాళిక తో మహిళా కమిషన్ పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. శ్రీకాకుళంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కళావేదికలో రాష్ట్ర మహిళా కమిషన్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన లైంగిక వేధింపులను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు ఆచరించే విధానం పై వర్క్ షాప్ నకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎక్కువగా గృహ హింసకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయన్నారు. లైంగిక వేధింపులపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వయం రక్షణకు విద్యార్థులు కరాటే వంటి వాటిని నేర్చుకోవాలని చెప్పారు. మహిళలు పని చేయడానికి వెళ్లిన సమయంలో అక్కడ వేధింపులకు గురౌతున్నట్లు తెలిపారు. మహిళలు తమకు ఉండే మహిళా హక్కులు కాపాడుకోవాలన్నారు. సంఘటిత రంగాల్లోనే లైంగిక వేధింపులకు గురౌతున్నట్లు వివరించారు. మహిళలు తమకు జరుగుతున్న లైంగిక వేధింపులను ఫిర్యాదు చేయడానికి ముందుకు వచ్చి చట్టాల పై అవగాహన పెంచుకోవాలన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా
# ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం..

- 24 గంటల్లోనే రైతు ఖాతాలకు ధాన్యం కొనుగోలు నగదు జమ
- రైతు సేవ కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందండి
- జిల్లాలో 7.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం..
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్..




**ఉయ్యూరు: నవంబరు 19, లక్ష్యం ప్రధాన ప్రతినిది**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి బస్తా కొనుగోలు చేస్తామని, ఎలాంటి దిగులు అవసరం లేదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు భరోసా ఇచ్చారు.బుధవారం ఉదయం ఆయన ఉయ్యూరు మండలంలో పర్యటించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, ఎండి ఎస్ డిల్లీరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడె ప్రసాద్ తదితరులతో కలిసి మండలంలోని గండిగుంట%-%2 రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. కేంద్రంలో ధాన్యం కొనుగోలు సాంకేతిక సిబ్బందితో మాట్లాడి అందుబాటులో ఉన్న గోనె సంచులు, రవాణా వాహనాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సతీష్ కుమార్ పొలంలో పండించిన ఎంటియు 1262 రకం ధాన్యం తేమ శాతాన్ని మంత్రి సమక్షంలో పరీక్షించగా 15.9 శాతం వచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 శాతం ఉండాలని, అంతకుమించి తేమశాతం ఉన్న ధాన్యాన్ని రైతుకు సమ్మతమైతే ఒక శాతానికి ఒక కేజీ చొప్పున మినహాయింపు చేస్తున్నట్లు వివరించారు. అక్కడికి చేరుకున్న రైతులతో మంత్రి ముఖాముఖి మాట్లాడి ధాన్యం సేకరణలో వారికున్న సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ పారదర్శకంగా చేపడుతూ రైతులకు అండగా ఉన్నామని అన్నారు. రైతు సేవ కేంద్రాల (ఆర్ఎస్కే) ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మద్దతు ధర ఇచ్చి 24 గంటల్లోపే రైతు ఖాతాలకు నగదు జమ చేస్తున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే నేటికి 2 వేల శాతంతో అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన

**అమరావతి, నవంబర్ 19 (లక్ష్యం ప్రతినిధి) :** ఐసీఎంఆర్ ఆమోదం-రూ. 6.2 కోట్లు మంజూరు.ఆంధ్ర వైద్య కళాశాలలో ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు. కిడ్నీ వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలోనే గుర్తించేలా పరీక్షలు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి.శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో అధికంగా ఉన్న కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన చేపట్టేందుకు ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)



ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్రత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

## రైతులతో ముచ్చటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు





కమలాపురం నియోజకవర్గం,పెండ్లిమర్రిలో రైతులతో కలిసి గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు

## ఈ నెల 21 నుండి ప్రారంభం




**- సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ మార్గశిర మాసోత్సవాలు**
**- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఈఓ కె. శోభారాణి**

**విశాఖపట్నం, నవంబర్ 19(లక్ష్యం న్యూస్)**
పాతనగరం బురుజుపేటలో కొలువై ఉన్న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయ సన్నిధిలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ పాడ్యమి అనగా నవంబర్ 21 నుంచి బహుళ అమావాస్య డిసెంబర్ 19వ తేదీ వరకు మార్గశిర మాసోత్సవాలను సంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించున్నామని ఆలయ ఈవో కె. శోభారాణి తెలిపారు. సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ సకల ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివరాలను బుధవారం అన్న ప్రసాద భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వెల్లడించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సూచనల మేరకు పలు సంస్కరణలు కూడా చేశామని, భక్తులకు అనువైన విధంగా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. దర్శనాలకు సంబంధించిన సమాచారం, ఇతర వివరాలు ప్రజలకు తెలిసేలా లైవ్ లింకు ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆలయ ప్రసాద కౌంటర్ సమీపంలోని సంపును మార్చామని, ఆర్చ్ గేట్ ను కొంచెం ముందుకు జరిపామని, ఆశీర్వచనం మండపం విషయంలో కూడా మార్పులు చేశామని వివరించారు. ఆలయ సమీపంలో సీసీ రోడ్లు వేయించామని, గోతులు పూడ్చామని, డ్రెయిన్లను శుభ్రం చేయించామని తెలిపారు. సాధారణ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశామని, వీఐపీల లైన్ సాధారణ భక్తుల లైన్లో కలవకుండా వెనుక నుంచి మరొక లైన్ వేస్తున్నామని స్పష్టం చేశారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తయ్యాయని, వైదిక పూజా క్రతువుల అనంతరం (శుక్రవారం) 21వ తేదీ ఉదయం 8.40 గంటలకు మార్గశిర మాసోత్సవాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమవుతాయని తెలిపారు. రాజకీయ, అధికార ప్రముఖులు భాగస్వామ్యం కానున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 7వ తేదీ ఆదివారం సాయంత్రం 6.30 గంటల నుంచి వేదసభ, అర్చక సదస్సు జరుగుతాయన్నారు. డిసెంబర్ 13వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రథయాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. డిసెంబర్ 18వ తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్నదానం అదేరోజు సాయంత్రం 4 గంటలకు సహస్ర ఘటాభిషేకం తదితర వైదిక కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. చలువ పందిళ్లు వేయడంతో పాటు, భక్తులకు మంచి నీటి సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. భక్తులు దేవస్థానం సిబ్బంది, వాలంటీర్లకు సహకరించి అమ్మవారిని ప్రశాంత వాతావరణంలో దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ కె. సదారావు, దేవస్థానం ఈఈ వెంకట రమణ, ఏఈవో రాజేంద్రకుమార్, ఆలయ కమిటీ సభ్యులు, వైదిక కమిటీ సభ్యులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ వేళ ఇవన్నీ- అధికారులకు కీలక ఆదేశాలు

**ఏలూరు నవంబర్ 19 లక్ష్యం ప్రతినిధి:**
ఏపీలో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడుదలకు రంగం సిద్ధమైంది. ప్రధాని మోడీ తమిళనాడు లోని కోయంబత్తూరు నుంచి పీఎం కిసాన్ నిధుల్ని రైతుల ఖాతాలకు జమ చేసేందుకు వీలుగా విడుదల చేస్తుండగా.. అనంతరం సీఎం చంద్రబాబు ఏపీలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం నిధుల్ని విడుదల చేస్తారు. మొత్తంగా 7 వేల రూపాయల నిధులు రెండో విడత పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో జమ అవుతాయి. ఈ నేపథ్యంలో అధికారులకు రాష్ట్ర వ్యవసాయ కీలక ఆదేశాలు జారీ చేసింది. రేపు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, చినదాసరిపల్లి గ్రామంలో సీఎం చంద్రబాబు మధ్యాహ్నం ఈ నిధులు విడుదల చేస్తారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని నియోజక కేంద్రాలలో ,రైతు సేవా కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇందులో జిల్లా ఇంచార్జి మంత్రులు ,జిల్లా మంత్రులు ,పార్లమెంట్ సభ్యులు ,శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం 2 వేలు రాష్ట్రం 5 వేలు చొప్పున మొత్తంగా 7 వేల రూపాయలను 46.86 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ. 3135 కోట్ల రూపాయలను జమ చేస్తుందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఈ కేటాయింపులలో 70 శాతం పైగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నందున విషయాన్ని తప్పనిసరిగా రైతులకు చెప్పాలని అధికారుల్ని ఆదేశించారు. అలాగే కేవలం నిధుల విడుదల మాత్రమే కాకుండా ప్రాంతాలకు అనుగుణంగా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సాయాన్ని వారికి తెలియచేయాలన్నారు. చిత్తూరు జిల్లా లో తోటాపురి మామిడి ,ప్రకాశం జిల్లాలో బర్లీ పొగాకు, కర్నూలు జిల్లా లో ఉల్లి ,వరి పండించే ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ,మార్కెట్ సౌకర్యం పెంపు ,భూసార పరీక్షలు,మార్కెట్ డిమాండ్ వున్న పంటల సాగు తదితర అంశాలపై రైతులకు మరింత అవగాహన పెంచేలా గ్రామస్థాయి రైతుసేవా కేంద్ర సిబ్బంది నుండి జిల్లా స్థాయి వ్యవసాయ అధికారుల వరకు గట్టి కృషి చేయాలని ఆదేశించారు. అలాగే నియోజక ,మండల , గ్రామ స్థాయి వరకు లబ్ధి దారుల వివరాలు , అందుతున్న నగదు,అర్హతలు ,మరణించిన వారి వివరాలు, పని చేయని ఖాతాలు, బ్యాంకులు తిరస్కరించినవి , ఎన్పీసీఐ కాని ఖాతాలు వంటి వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే నియోజక వర్గ స్థాయిలో జరిగే కార్యక్రమంలో జిల్లాలో లబ్ధిదారుల సంఖ్య ,అందిస్తున్న మొత్తం తెలియచేస్తూ డమ్మీ చెక్ లు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం జరిగిన తరువాత వారం



రోజులపాటు గ్రామ స్థాయి రైతు సేవాకేంద్రం సిబ్బంది వారి పరిధి లోని ప్రతి రైతును ఔట్ రీచ్ కార్యక్రమం ద్వారా సంప్రదించి అన్నదాత సుఖీభవ డబ్బు జమపై ఆరా తీయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సౌకర్యాలను తెలియచేయాలన్నారు. చివరిగా కోయంబత్తూరు నుండి ప్రధానమంత్రి ప్రారంభిస్తున్న పీఎం కిసాన్ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని,సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని లైవ్ ద్వారా అన్ని నియోజక వర్గ కేంద్రాలలో ,రైతు సేవకేంద్రాలలో, కేవీకే కేంద్రాలలో, వ్యవసాయ పరిశోధన స్థానాలలో ప్రసారం చేయాలని ఆదేశించారు

# మహిళాదినోత్సవకార్యక్రమాన్నినిర్వహించిన

## ఇన్నర్ వీల్ క్లబ్ చిలకలూరిపేట



**చిలకలూరిపేట నవంబర్ 19 లక్ష్యం న్యూస్**
స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలోభాగంగాఆరోవరోజైన మంగళవారంమహిళాధినోత్సవ కార్యక్రమాన్ని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట వారు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు నార్నే జయలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, తొలి స్వాతంత్ర సమర ఉద్యమ నాయకురాలు ఝాన్సీ లక్ష్మి బాయి ఈ రోజు జన్మించటం యాధృచ్ఛికం అన్నారు. వీరు మహిళలందరికీ స్ఫూర్తి అన్నారు. ఇందిరా గాంధీ పుస్తకపటనం ద్వారా గొప్ప రాజనీతిజ్ఞురాలుగా పేరు పొందారని అన్నారు. బాల్యం నుండే బాలికలు ధైర్యం కలిగి ఉండాలన్నారు. ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మి బాయి వంటి గొప్ప మహిళల జీవిత చరిత్రలు చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూనియర్, సీనియర్ విద్యార్థులకు విడివిడిగా చిత్రలేఖనం మరియు ముగ్గుల పోటీ నిర్వహించారు. తొలుత గ్రంధాలయ ఉద్యమ ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించారు. విద్యార్థులచే పుస్తక పఠన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ పెద్దలు పి.సుగుణ,



నాగమణి , , రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు చుక్క విన్సెంట్ పాల్ తో పాటు వివిధ పాఠశాలలనుండి వచ్చిన ఉపాధ్యాయిని ఉపాద్యాయులు, గ్రంథాలయాభివృద్ధి కమిటి కార్యదర్శి డా. దార్ల బుజ్జిబాబు, సభ్యులు గోరంట్ల నారాయణ గ్రంధాలయ ఇంచార్జ్ అధికారి డి.వీర్రాజు, సిబ్బంది సరోజినీ, సలోమి, అచ్చమ్మ, సాంబిరెడ్డి, తదితరులున్నారు.

# 27న వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం రెండవ ప్రాకారానికి శంకుస్థాపన

**గుంటూరు, నవంబరు 19(లక్ష్యం న్యూస్)**
వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం రెండవ ప్రాకారానికి ఈ నెల 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యక్రమం ఏర్పాట్లను పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలిసి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పరిశీలించారు. తిరుమల తిరుపతి దేవస్థానం జె.ఇ.ఓ వీరభద్రయ్య కార్యక్రమ వివరాలు అందించారు. భూమి పూజకు 27వ తేదీ ఉదయం10 నుండి 10.50 గంటల వరకు ముహూర్తం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఆలయం రెండవ ప్రాకారానికి శంకుస్థాపన జరుగుతుందని వివరించారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని బహిరంగ సభ వద్దకు చేరుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి కార్యక్రమం పక్కాగా, సజావుగా జరుగుటకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. బహిరంగ సభ వేదిక, బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షణలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా చూడాలని అన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఎస్.పి మురళి కృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాస రెడ్డి, టి.టి.డి



డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.శివ ప్రసాద్, చీఫ్ ఇంజినీర్ టి.వి.సత్యనారాయణ,కార్యనిర్వహక ఇంజనీర్ సురేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ కార్యనిర్వహక ఇంజనీర్ లు నాగభూషణం, సత్యవతి, తహసిల్దార్ హరి బాబు తదితరులు పాల్గొన్నారు.



### కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా గంగిపంగి యక్షిత్ కి మా దీవెనలు ఎం ఆర్ పి ఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ.

లక్ష్యం న్యూస్ (నాయుడుపేట )నవంబర్19- తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ పరిధిలోని సంజీవయ్య కాలనీలో ఉన్నటువంటి మేరీ వృద్ధుల ఆశ్రమంలో కార్తీక మాసం చివరి రోజున ఆశ్రమంలో 25 మంది వృద్ధులకు చీరలు, అన్నదానం చేశారు. యక్షిత్ నిండు నూరేళ్లు ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని యక్షిత్ తల్లి అయిన నర్మదా మరియు తన తాతయ్య వాసు అమ్మమ్మ సుబ్బమ్మ ఆ పరవశివుని ఆశీస్సులు ఉండాలని ఆ దేవుని కోరుకున్నారు. మేరీ వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు బెన్నీ, వాసు వాళ్లతో కలిసి భోజనం చేశారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు, నవంబరు 19 లక్ష్యం ప్రతినిధి:** స్థానిక జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను బుధవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవియం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఈవియం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవియం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవియం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గౌడౌన్ ను క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవియం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా కలెక్టరేటు సూపరింటెండెంటు కె.సి.హెచ్. చల్లన్నదొర, తదితరులు ఉన్నారు.

# నివాసాలమధ్యవడ్లగూడెంనిర్మాణం

## చేపట్టకుండా నిలుపుదల చెయ్యండి.

**మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబుకు విన్నవించుకున్న..కబేళా బజార్ ప్రజలు**



**చిలకలూరిపేటనవంబర్ 19లక్ష్యం న్యూస్**
పట్టణంలోని 11వ వార్డు పరిధి లో వేలూరు రోడ్డు, కబేళ బజారు ప్రజలు బుధవారం మున్సిపల్ కమీషనర్ పి. శ్రీ హరిబాబు ను ఆయన కార్యాలయంలో కలసి వేలూరు రోడ్డు, కబేళ బజారు లో విద్యా స్కూల్ ఎదురు ఇండ్ల మధ్యలో వడ్ల గూడెం కట్టుబడి చేస్తున్నారనీ, సదరు వడ్ల గూడెం కట్టుబడి చేసిన యెడలఎలుకలు,పాములు మరియు విష పురుగులు ఇండ్లలలో సంచరించు ప్రమాదం వున్నదనీ సదరు బజారులో చిన్న పిల్లలు,వృద్ధులు ఎక్కువగా ఉన్నారని అదే విధముగా చిన్న పిల్లల స్కూల్ కూడా ఉన్నదని. సదరు గూడెం నిర్మాణం చేయటవలన డస్ట్పోల్యుషన్ మరియు రసాయనాలు చెల్లడం వలన సదరు ఇక్కడి ప్రజలకు ఆరోగ్య సమస్యలుకలుగునని స్థానిక ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారనీ, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. నివాస ఆవాస ప్రాంతాల్లో నిర్మాణం చేపడుతున్న సదరు గూడెం కట్టుబడి చేయకుండా నిలుపుదల చేసి ,ఇండ్ల మధ్యలో కాకుండా వూరికిదూరములో కట్టుబడి చేయవలసినది గా తమరు ఆదేశించగలరు అని వేలూరు రోడ్డు, కబేళ బజారు ప్రజలు,షేక్ హాజరాభి,మహమ్మద్ సుహానా ,షేక్ మాలిన్, షేక్ ముంతాజ్,పఠాన్ ఖైరున్, షేక్ షరీఫ్ ,పఠాన్ మస్తాన్ వలి,పఠాన్ నాగూర్ బి,షేక్ ముభినా, పఠాన్ మహాబూబీ మున్సిపల్ కమిషనర్ నీ కలసి వినతి పత్రం అందజేశమని, వినతి పత్రం అందజేసిన వెంటనే మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు అధికారులను పిలిచి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారని వారు తెలిపారు,

# పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న

## ఎస్ ఐ టి శివరామకృష్ణ



**యడ్లపాడునవంబర్ 19లక్ష్యం న్యూస్ :**
మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలో కోతముక్క ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ ఐ టి శివరామకృష్ణ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి మొత్తం 10 మందిని అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుంచి రూ. 10,240 నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎస్ఐ టి.శివరామకృష్ణ మాట్లాడుతూ అక్రమ జూదం సహా అన్ని చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి,తమ ప్రాంతాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్ఐ టి శివరామకృష్ణ కోరారు.

# పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు



**నరసరావుపేట నవంబర్ 19 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట పట్టణంలోని స్టేషన్ రోడ్డుపై నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెను తొలగించాలని కలెక్టర్ కృతికా శుక్లా మునిసిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలను అమలు చేసేందుకు వెళ్లిన మునిసిపల్ అధికారులకు ఆటంకం ఏర్పడింది. సోమవారం అక్కడికి వెళ్లిన వారిని భవన నిర్మాణదారులు అడ్డుకున్నారు. ఓ ప్రజాప్రతినిధి జోక్యంతో మునిసిపల్ సిబ్బంది అక్రమ కట్టడాన్ని తొలగించకుండా వెనుదిరిగారు. మునిసిపల్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెను తొలగించాలని ఆ శాఖకు సూచించామని టీపీ వో సాంబయ్య తెలిపారు. అక్రమ కట్టడం వాహన రాకపోకలకు అడ్డుగా ఉందని.. కలెక్టర్ కి ఫిర్యాదులు వెళ్లాయని వెల్లడించారు

# విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి

## - ఎస్.బి.ఐ బ్రాంచ్ మేనేజర్ కందూరి మాధవీలత



**తెనాలి నవంబర్19(లక్ష్యంన్యూస్)**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో ఆరవ రోజు అందమైన రంగవల్లుల పోటీలతో ఘనంగా నిర్వహించారు.బుధవారం నిర్వహించిన ఈ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా ఎస్బిఐ. గంగానమ్మపేట బ్రాంచ్ మేనేజర్ కందూరి మాధవీ లత హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుకున్న విలువను తెలుసుకుంటూ ప్రతి విద్యార్థి బాగా చదువుకుని అనుకున్న రంగంలో రాణించేలా కృషి చేయాలి అన్నారు. తాను ఈరోజు అందరి ముందు నిలబడి మాట్లాడేలా నిలిపింది చదివేనని ఎంబీఏ చేసి బ్యాంక్ జాబ్ సంపాదించాలనే కల చిన్నప్పటి నుంచి ఉన్నదని ఇష్టంగా చదివి జాబ్ సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యార్థులు కూడా చిన్నప్పుడే ఒక లక్ష్యం నిర్ణయించుకుని అది సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా న్యూస్ పేపర్ చదవడం, గ్రంథాలయాలకు వెళ్లడం, మంచి మంచి పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందన్నారు.మరో అతిధి నందులు పేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ చదువుతోపాటు ప్రతి విద్యార్థి ఏదో ఒకటి వారికి ఇష్టమైన రంగంలో రాణించేలా కృషి చేయాలి అన్నారు.సంగీతం నాట్యం చిత్రలేఖనం వంటి కళలు మనలోని సృజనాత్మకతను పెంచుతాయని పేర్కొన్నారు. అనంతరం గ్రంథాలయాభివృద్ధి సంఘం కార్యదర్శి సాయి లక్కరాజు, గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత మాట్లాడుతూ ప్రతిరోజు వారోత్సవాలు పురస్కరించుకుని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన , వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని. ఆరవ రోజు





ముగ్గులు పోటీలలో మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు. వారోత్సవాలు ముగింపు కార్యక్రమం 20వ తేదీ గురువారం నిర్వహించడం జరుగుతుందని గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, చల్లగాలి శ్రీదేవి, విశ్రాంత ఉపాధ్యాయులు సామ్రాజ్యలక్ష్మి, ఈ ఎల్వి అప్పారావు, తన్నీరు శివశంకర్, అలపర్తి వెంకటేశ్వరరావు విద్యార్థినులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా సింహాచలం స్వామి వారి నిత్య కల్యాణం

### – అంగరంగ వైభవంగా స్వాతి హెూమం స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్ చావలి సునీల్,ఏ.యు వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్









**విశాఖపట్నం నవంబర్ 19(లక్ష్యం న్యూస్)** శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మినృసింహ స్వామి వారి దేవస్థానం,సింహాచలం. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ప్రతి పేద ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్

## - మూడు రోజులు నీటి సరఫరా బంద్



గుంటూరు నవంబర్ 19 (లక్ష్యం న్యూస్) .నగరంలోని ప్రతి పేదవాని ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ ను కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ,డిప్యూటీ మేయర్ సజలాఅన్నారు .పైపులైన్ల మరమ్మత్తు కారణంగా 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు నగరంలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు .ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.బుధవారం శారదా కాలనీ శ్రీనగర్లలో 60 లక్షల రూపాయల వ్యయంతో తలపెట్టిన రోడ్డు , కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నజీర్, సజల మాట్లాడారు. నగరంలో మంచినీటి పైప్లైన్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నమన్నారు. శారదా కాలనీ వాసులకు జీవో నెంబర్ 30 ద్వారా పట్టాలిస్తున్నామని చెప్పారు. అలాగే తాగునీటిని పుష్కలంగా అందించే చర్యలు తీసుకున్నామన్నారు. సమీపంలోని చెరువు నుండి వ్యర్థలు, కలుషితనీరు బయటకు రాకుండా డ్రైవ్ ల నిర్మాణాన్ని చేపట్టినట్టు వెల్లడించారు. వెనుకబడిన శారదా కాలనీకి రోడ్లు ఇతర మౌలిక సౌకర్యాలు సంపూర్ణంగా కల్పించామని చెప్పారు .అలాగే పేదలందరికీ మంచినీటి కుళాయి కనెక్షన్ అందిస్తామని చెప్పారు. అభివృద్ధి ,సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నసీర్ అహ్మద్ ,డిప్యూటీ మేయర్ సజలా వివరించారు.

# నూర్పిడి యంత్రంలో పడి మహిళ మృతి?



కొల్లిపర నవంబర్ 19 (లక్ష్యం న్యూస్) :మండలంలోని వల్లభాపురం గ్రామంలో కూలి పనికి వచ్చిన ఒక మహిళ ప్రమాదవశాత్తు మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెంకి చెందిన షేక్ కాశీంబి (35) నిన్న వల్లభాపురం శివారులోని లంక భూముల్లో మినప పంట కోసేందుకు కూలీకి వెళ్లారు. కోసిన పంటను నోరు పడే యంత్రంలో వేస్తుండగా ఆమె చీర కొంగు నోరు పిడి యంత్రం బెల్టుకు చుట్టుకుని ఆమె అందులో పడిపోవడం తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. భర్త ఇస్మాయిల్ ఫిర్యాదు మేరకు కొల్లిపర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా "చాయ్- విత్ జనసైనిక్స్" కార్యక్రమం



**గుంటూరు నవంబర్ 19( లక్ష్యం న్యూస్)**

10 వ డివిజన్ పరిధిలోని సుద్ధపల్లి డొంక సెంటర్ లో బుధవారంఉదయం ఘనంగా "చాయ్ విత్ జనసైనిక్స్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ గాదె వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు, డివిజన్ పరిధిలోని అన్ని విషయాలను స్థానిక నాయకులను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరంగాదె గారు మాట్లాడారు.డివిజన్ పరిధిలోని నాయకులు , కార్యకర్తలు కలిసిమెలిసి వుండాలని రానున్న రోజుల్లో స్థానిక ప్రజల్లో మమేకం అవుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. మిగిలిన డివిజన్లో కూడా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు . మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 10 వ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలనుపరిష్కరించేందుకు స్థానిక కూటమి నాయకుల సహకారంతో ముందుకు వెళ్లాలని మరియు డివిజన్ లో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని స్థానిక నాయకులను కోరినారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేస్తూ రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వాలను ఇంకా ఎక్కువ సంఖ్యలో చేర్పించి 10వ డివిజన్ లో అత్యధికంగా సభ్యత్వాలు వుండేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.అనంతరం స్థానిక ప్రజలు వారి యొక్క సమస్యలను తెలియజేశారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# 15 వ వార్డులో కోటి సంతకాల సేకరణ ఉద్యమం

**మంగళగిరి నవంబర్ 19 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి పట్టణం 15వ వార్డు బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలహీనపరచే ప్రయత్నంగా భావిస్తున్న ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా మద్దతును సమీకరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళగిరి పట్టణ వైసీపీ ఉపాధ్యక్షులు కలకోటి బోయేజు నాయకత్వం వహించారు. మెడికల్ విద్యను ప్రజలకు అందుబాటులో ఉంచాలంటే ప్రభుత్వ రంగ వైద్య కళాశాలలు బలపడాలేదని, ప్రైవేటీకరణతో సాధారణ కుటుంబాలు వైద్య విద్యకు దూరమవుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు, గుంటూరు జిల్లా పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు దాసరి రాజు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.









# దేశ ప్రజలకు అమ్మ భారత రత్న ఇందిరమ్మ

## – నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ

**చిలకలూరిపేట నవంబర్ 19 లక్ష్యం న్యూస్**

ప్రతి భారతీయుడికి కనీస జీవన అవసరాలు అయిన కూడు, గూడు, గుడ్డ అందించడం ద్వారా కోట్లాదిమంది ప్రజల తోటి ఆప్యాయంగా అమ్మ అని పిలిపించుకున్న ఏకైక నాయకురాలు భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ అని పల్నాడు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ కన్వీనర్ కల్యాణం రాఘవయ్య అన్నారు. భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాఘవయ్య మాట్లాడుతూ హరిత విప్లవ సాధన ద్వారా దేశ ప్రజల ఆకలి తీర్చడంతో పాటు దేశాన్ని అన్నపూర్ణమ్మ గా తీర్చిదిద్దిన మహా నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. రైతు, రైతు కూలీలను రెండు కళ్ళుగా భావించి వ్యవసాయ రంగ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన చిరస్మరణీయురాలు ఇందిరమ్మ అని అన్నారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల సంక్షేమం, రక్షణ రెండు కళ్ళుగా భావించిన నేత ఇందిరా గాంధీ అని అన్నారు. బంగ్లాదేశ్ స్వతంత్ర దేశం కావడంలో కీలక పాత్ర పోషించి ప్రపంచ ప్రజలతో అపర కాళిక అని, ధీర నాయకురాలని ప్రశంసలందుకున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే ఇందిరా గాంధీకి మనమర్పించే జయంతి కానుక అని కిసాన్ సెల్ నాయకుడు పేరేచర్ల రాఘవ రాజు అన్నారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రగళ్ల రవి ,షేక్ బాజీ ఎడ్లపాడు , నాదెండ్ల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు సాగి నరసింహారావు షేక్ బాజీలు పూలమాలలు వేసి జయంతి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నసురుద్దీన్, పల్నాడు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కల్యాణం రాఘవయ్య,జిల్లా కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎరగళ్ళ రవి, షేక్ బాజీ, నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ,ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్



ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు, కిసాన్ సెల్ నాయకులు పేరేచర్ల రాఘవ రాజు, బిసి నాయకులు అన్నపు రెడ్డి వెంకటేశ్వర్లు,ఉప్పు తోళ్ళ గోపి, షేక్ సునీల్ బాబు, తాళ్లూరి రామారావు,వేముల ఆంజనేయులు, సిద్ధాబత్తుని రామకోటేశ్వరరావు, గోపి, కాంగ్రెస్ నాయకులు దాసరి శ్యాం బాబు, అల్లం సుబ్బారావు,ఎస్సీ నాయకులు దావల యోసేపు, సి హెచ్ విక్టోరియా రాణి,మొగిలి లక్ష్మి దేవి, మైనారిటీ నాయకులు షేక్ గౌస్, ఎస్టీ విభాగం నాయకులు కేతావత్ సాంబశివ నాయక్, కేతవత్ భీమా నాయక్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ లాలు సలాం పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్

# హబీబ్ మృతి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 19 (లక్ష్యం ప్రతినిధి )**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ హబీబ్(75) బుధవారం తన స్వగృహం లో మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా షుగర్, రక్త పోటు వ్యాధితో బాధపడుతున్నాడు. 1981-1985 వరకు ఆయన నాటి సూరారం గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు. ఆనాటి సర్పంచి ముత్తయ్య ముదిరాజ్ తో కలిసి సూరారం గ్రామానికి విశిష్ట సేవలను అందించారు. ఆదాయం కోసం ఆయన ఏనాడు వెంపర్లాడకుండా షాపూర్ నగర్ లోని ఆర్ జి ఫౌండ్రీ పరిశ్రమ లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సూరారం గ్రామపంచాయతీకి ఉపసర్పంచిగా బాధ్యతలు నిర్వహించారు. హబీబ్ మృతికి సూరారం గ్రామస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్గీయ హబీపు మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు.

# నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116/- విరాళం



**పెదకాకాని, నవంబర్ 19. లక్ష్యం న్యూస్:** విజయవాడ వాస్తవ్యులు తిరుక్కోవల్లూరి సాంబ మూర్తి పేరు మీద వారి ధర్మపత్ని తిరుక్కోవల్లూరి శోభ దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ. 50,116/- లు, గుంటూరు వాస్తవ్యులు నందిగామ సాంబశివరావు, నర్రా రామమూర్తి, గింజుపల్లి గోపాల్ స్వామి పేరు మీద నందిగామ శిరీష, ప్రసాద్ రెడ్డి దంపతులు దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ. 50, 000/- లు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిదిగా దేవస్థాన ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. అనంతరందాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.

# ఏపీ ప్రభుత్వ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక పూజలు



**పెదకాకాని, నవంబర్ 19. లక్ష్యం న్యూస్ :**

పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మికశాఖమంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ అధికారులు, అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ మేళతాళములతో సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలు, రాహు కేతు పూజలు జరిపించుకున్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశ్వీరవచనము అనంతరము శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదములను చిత్ర పటమును అందజేసినారు.

# శక్తీ యాప్ పై విద్యార్థులకు అవగహన సదస్సు..



- డ్రగ్స్ వాడకం ఆరోగ్యనికి హానికరం
- బాపట్ల పట్టణ సీఐ రాంబాబు

**బాపట్ల రూరల్ నవంబర్ 19(లక్ష్యం న్యూస్)**

బాపట్ల పట్టణ సిఐ. రాంబాబు మరియు బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం, శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నుబుధవారం బాపట్ల పట్టణం శ్రీ సరస్వతి గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ సిఐ రాంబాబు విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు క్రమశిక్షణ సమాజం పట్ల ఏ విధంగా అప్రమత్తంగా మెలగాలి అనే అంశాల పట్ల, విద్యార్థులకు భవిష్యత్తు పట్ల మోటివేషన్ ఇచ్చి, సమాజ శ్రేయస్సు కు విద్యార్థి దశలో ఏ విధంగా మెలగాలి విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరాలంటే ఏ విధమైన విద్య నభ్యసించాలి, అభివృద్ధి చెందాలి, అనే అంశాలు మరియు డ్రగ్స్ వాడటం ఏ విధంగా ఆరోగ్యానికి,సమాజానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, మొదలగు అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు.

# ఘనంగా సర్పంచ్ నెలవల అమృత సరళ జన్మదిన వేడుకలు.

## తల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే విజయశ్రీ.



**లక్ష్యం న్యూస్ నాయుడుపేట నవంబర్- 19**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాతృమూర్తి భీమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నెలవల అమృత సరళ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో జరిగిన భీమవరం సర్పంచ్ నెలవల అమృత సరళ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం ఎమ్మెల్యే తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల అమృత సరళ కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలవల అమృత సరళ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య తదితరులు అమృతసరళ కు శాలువాలు కప్పి, సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాడేపల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- పేదరిక నిర్మూలనకై ఎనలేని కృషి చేసిన ఉక్కు మనిషి ఇందిరాగాంధీ : షేక్ సలీం

మంగళగిరి నవంబర్ 19 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి) దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని, ఆమె సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ సలీం కొనియాడారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం తాడేపల్లి ముగ్గురోడ్డు సెంటర్ లో పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. అలాగే తాడేపల్లి మండలం వడ్డేశ్వరం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు పటాన్ సుభాని ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి మహిళా ప్రధాని గా బాధ్యతలు చేపట్టి హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసిన ఉక్కు మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఇందిరా గాంధీ పేద ప్రజలకు అండగా నిలిచిందని, మహిళా సాధికారిత కోసం ఎంతగానో కృషి చేసిందని అన్నారు. ఆమె పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు.నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరా గాంధీ పథకాలు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సాధికారక చైర్మన్ రేమిడిశెట్టి హనుమంతరావు,జిల్లా మహిళ అధ్యక్షురాలు షేక్ మున్ని, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, మండల అధ్యక్షులు పటాన్ సుభాని,దుగ్గిరాల మండల మాజీ ఎంపిటిసి ఎన్ ఆదేమ్మ, ఎస్సిసెల్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లా సమర్పణ





కుమార్,బిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి



**గుంటూరు నవంబర్ 19 (లక్ష్యం న్యూస్ )**

అరండల పేట జిల్లా గ్రంథాలయ సంస్థలోబుధవారం మొహిందీ పోటీలు ఘనంగా జరిగాయి.వివిధ హై స్కూల్ కుచెందిన విద్యార్థులకు మోహింది పోటీలు నిర్వహించారు. కార్యదర్శి శుభ రత్నమ్మ ,ఉప గ్రంథాలయాధికారి కందుల ఝూన్సీఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిధులుగా టిడిపి అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి, ఎక్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మొట్టినేని శివలీల ,ఆర్ ఐ ఓ సునీత, చేబ్రోలు కళాశాల ప్రిన్సిపల్ హాజరయ్యారు.మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారత దేశ తొలిమహిళ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు."స్త్రీ శక్తి అంశంపై చర్చ గోష్టి కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగారాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి రాజ్య లక్ష్మి మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు గమనం లేదు, అలాంటి స్త్రీ లుఎక్కడైతే గౌరవింపబడతారో ఆ ప్రదేశం,రాష్ట్రం ఆ దేశం ఎంతగానో



అభివృద్ధిచెందుతుందన్నారు.మాజీ మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శివ లీల మాట్లాడారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మరియు ప్రతి విద్యార్థిని తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మరియు ఈ కాలానికి అనుగుణంగా డిజిటల్ గ్రంథాలయాలనుఉపయోగించుకోవాలని, గ్రంధాల యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. సునీతమాట్లాడుతూ ,స్త్రీలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, మనం చరిత్రలోకి వెళ్తే ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి అంతరిక్షంలోకి అడుగుపెట్టిన సునీత విలియమ్స్ సరోజినీ నాయుడు ఇందిరాగాంధీ మరి ముఖ్యంగా ఈ మధ్య జరిగిన వరల్డ్ మహిళల %%20 లో గెలిచిన ఉమెన్స్ టీం గురించి వారి యొక్క విజయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు . చేబ్రోలు కళాశాల ప్రిన్సిపల్ నాగరాజ్య లక్ష్మీ గారు మాట్లాడుతూ కుటుంబం సమాజంలో గౌరవ స్థితికి వెళ్లాలంటే ఆ కుటుంబంలోని మహిళలు చైతన్యవంతులై ఉండాలని, ఆ స్థితికి రావాలి అంటే తప్పనిసరిగా మహిళలు విద్యావంతులై ఉండాలని పేర్కొన్నారు. మహిళలు చదువులో రాణించటం కొరకు ప్రభుత్వం వారు 33% రిజర్వేషన్ ఇచ్చి వారికి అండగా ఉంటుంది .కావున బాలికలు అందరు కూడా గ్రంథాలయాలకు వచ్చి అక్కడ ఉన్న పుస్తకాలను చదువుకొని దేశంలో ఉన్నత స్థితికి వెళ్లిన మహిళల జీవిత చరిత్రను చదువుకొని వారి అడుగుజాడల్లో నడిచి సమాజంలో వారి కాళ్లపై వాళ్లు నిలబడి ఉన్నత స్థానంలో ఉండాలని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని, ప్రతి మహిళ చదువుకొని అన్నిరంగంలో ముందంజలో ఉండాలని సూచించారు. తదుపరి విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ముఖ్య అతిధులు అందర్నీవారి సేవలను గుర్తు చేస్తూ సత్కరించారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఎల్వోసీ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వెంకట్రావు



**మంగళగిరి నవంబర్ 19 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్వోసీ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక టీడీపీ నాయకులతో కలసి టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు బాధితలకు అందజేశారు.బుధవారం తాడేపల్లి 18 వ వార్డ్ కి చెందినవాడపల్లి రాకేష్ కి 50,000/- వేల రూపాయలు,అలాగే 19 వ వార్డ్ కి. చెందిన పిట్ట శరణ్యకు 2,50,000/-వేల రూపాయలఎల్వోసీ చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అద్దంకి మురళి, కృష్ణ,బండి సాంబిరెడ్డి, పోతా బత్తిన శ్రీనివాసరావు, షేక్ చాంద్ బాషా,తాడి బోయిన గోపి, చల్లా రంగయ్య, ఆచారి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి మరియు సై టిబి పై అవగాహన

**తెనాలి నవంబరు19 (లక్ష్యంన్యూస్)**స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మెడికల్ సూపరెండెంట్ టి.సౌభాగ్య వాణి సూచనల మేరకు తెనాలి గవర్నమెంట్ హాస్పటల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, శానిటేషన్ వర్కర్స్ కు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెనాలి పిపి యూనిట్ మరియు టీబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటువ్యాధి అని ఒకరి నుండి మరొకరికి గాలి ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుందని , అనేకమంది వ్యాధిగ్రస్తులు పరీక్ష నిమిత్తం తెనాలి హాస్పిటల్ కు వస్తూ ఉంటారు గనుక వారి నుంచి హాస్పటల్లోని సిబ్బందికి త్వరగా క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. క్షయ వ్యాధి సోకితే రెండు వారాలు మించి దగ్గు, రెండు వారాల మించి జ్వరం, దగ్గినప్పుడు కళ్లే పడటం, బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం ,ఆయాసంగా ఉండటం, చాతి ఎక్సరేలో మార్పు రావడం ,శరీర భాగాల్లో కనితలు రావడం, వంటి లక్షణాలలో ఏ




ఒకటి ఉన్న క్షయ వ్యాధి గా అనుమానిస్తామని పరీక్షలు చేసిన తర్వాత నిర్ధారణ చేసి ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. నర్సింగ్ సూపరిండెండెంట్ రాజేశ్వరి మాట్లాడుతూ నిద్రా వస్తలో ఉన్న క్షయ వ్యాధి లక్షణాలను గుర్తించడానికి త్వరలో గవర్నమెంట్ హాస్పటల్ నందు వైద్య సిబ్బందికి సై టీబి టెస్ట్ చేస్తున్నామని ఈ టెస్ట్ ద్వారా నిద్రావస్థలో ఉన్న క్షయ వ్యాధి లక్షణాలను గుర్తించి క్షయ వ్యాధిగా మారకుండా ప్రివెన్షన్ తెరపి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ సిబ్బంది పల్లికొండ రవికుమార్, మేకల లక్ష్మి ,వాకా దిలీప్ ,భార్గవి, పావని, సానిటేషన్ సూపర్వైజర్స్, శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ సూపర్వైజర్స్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.


# ఆపత్కాలంలో అండ టీడీపీ సభ్యత్వం

**మాచర్ల ఇంచార్జ్ వెల్దుర్తి : నవంబర్ 19 ( లక్ష్యం న్యూస్ )** ఆపత్కాలంలో కార్యకర్తలకు టీడీపీ రూ.100 సభ్యత్వం అండగా ఉంటుంది మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొదిలవీడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బెల్లంకొండ శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.., పార్టీ సభ్యత్వం ప్రమాదబీమా రూ. 5 లక్షల నగదు చెక్కును భార్య లక్ష్మీదుర్గకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ ఇంటి పెద్దను కొల్పోయి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ ఆర్థిక అండగా నిలబడేందుకు అధినేత చంద్రబాబు, జాతీయ ప్రదాన కార్యదర్శి లోకేష్ సభ్యత్వ బీమా తీసుకొచ్చారని చెప్పారు. కార్యకర్తల సంక్షేమ ధ్యేయంగా టీడీపీ పాటుపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మందలపు రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ సాదనాల ప్రసాద్, సాదనాల వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు



# లెప్రసి వ్యాధి అనుమానితుల సర్వే

## త్వరగా పూర్తి చేయాలి.. డాక్టర్ యు మాధవి లత



**యడ్లపాడు నవంబర్ 19 లక్ష్యం న్యూస్**

జిల్లా లెప్రసీ, క్షయ వ్యాధి అధికారి డాక్టర్ యు. మాధవి లత యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ది.17-11-2025 నుండి 30-11-2025 వరకు జరుగుతున్న ఎల్ సీడీసీ కార్యక్రమం (లేప్రసీ వ్యాధి అనుమానితుల సర్వే) అమలును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి భరద్వాజ, డాక్టర్ ఎం.ప్రభాకరరావు ను అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించినారు. ప్రతి రోజూ సర్వే ద్వారా గుర్తించిన అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పరీక్ష చేసి నిర్ధారించాలని, ఆన్ లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించరు. యడ్లపాడు -1 ఉప ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న సర్వే ప్రగతిని, ఆన్ లైన్ జరుగుతున్న ప్రక్రియను ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలను అడిగి తెలుసుకొని, తగు సూచనలు ఇచ్చి, సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట నవంబర్ 19 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని విలియంపేట 14 వ వార్డులోని %జ=ణూ% మరియు 15వ ఫైనాన్స్ నిధులతో సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్ల పనులను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతి, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, %చీూ ణజ% కెనాల్ చైర్మన్ ఏలూరి గోపాలరావు, మాజీ కౌన్సిలర్ మారేపల్లి శౌరి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, టిఎన్టియుసి నాయకులు కర్ల జోజి, విలియంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయం లో ముగ్గుల పోటీలు.



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు.

**కర్లపాలెం నవంబర్19 లక్ష్యం న్యూస్.**

మండలం లోని గ్రంధాలయం లో 58వ జాతీయ గ్రంధాలయం వరోత్సవాల లో భాగంగా గ్రంధాలయ ఆవరణ లో విద్యార్థులకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి టి వి రమణమ్మ మాట్లాడుతూ గ్రంధాలయం లో ఎప్పటికప్పుడు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అదే విధంగా విద్యార్థులకు ఆరోగ్య శాఖ సిబ్బంది చే ఆరోగ్యానికి సంబంధించి పలు సూచనలు ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# స్టేట్ బెస్ట్ సిటిజెన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అవార్డు ను పొందిన ఇనకొల్లు పోలీసురావు.



అవార్డ్ అందుకుంటున్న ఇనకొల్లు పోలీసురావు.

**కర్లపాలెం నవంబర్19 లక్ష్యం న్యూస్.**


అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమైక్య విశాఖపట్నం వారు ఇన కొల్లు పోలీసురావు కి స్టేట్ బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డును మంగళవారం రాత్రి విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో అవార్డుని ప్రధానం చేశారు.విద్యారంగంలోనూ, సామాజికం గా చేసిన సేవను గుర్తించి ఈఅవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రశంసా పత్రం మెమొంటో, గోల్డ్ మెడల్ అందించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ ఇంకను తన వంతు విద్యారంగంలోనూ, సామాజిక స్పృహ కలిగి పనిచేస్తానని తెలిపారు. మండలంలోని ని ప్రముఖులందరూ అభినందనలు తెలిపారు.

# అన్నదాత సుఖీభవ

## కింద 46.86 లక్షల మంది రైతులకు లబ్ధి దేవినేని ఉమా

**విజయవాడ రూరల్ (గొల్లపూడి), నవంబర్ 19 లక్ష్యం న్యూస్**

రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు రైతులకు నిజమైన భరోసా కల్పిస్తున్నాయని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. గొల్లపూడిలో మాట్లాడిన ఆయన, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రైతులకు 20 వేల రూపాయల చేరువ చేస్తూ, వారికి పూర్తి మద్దతు ఇస్తున్నామని చెప్పారు. "సాగుకు భరోసా ఇస్తూ రైతుకు అండగా ఉండాలని ఏడాదికి 20,000 సాయం చేస్తూ అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటోందని, ఒక్క రైతు కూడా నష్టపోకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంతో పనిచేస్తున్నామని దేవినేని ఉమామహేశ్వరరావు ప్రస్తావించారు. "ఒక్క రైతు కూడా నష్టపోకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అన్ని చర్యలు తీసుకుంటున్నారు" అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా, వారి కష్టాలను తగ్గించేలా ప్రభుత్వం కృషి విభాగం ద్వారా విస్తృత ప్రచారం చేస్తోందని ఆయన తెలిపారు.రెండో విడత డబ్బులు: 46.85 లక్షల రైతులకు 3,135 కోట్లునేడు అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత సాయాన్ని 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని దేవినేని ఉమామహేశ్వరరావు ప్రస్తావించారు. ఒక్కొక్క రైతు ఖాతాలో 7,000 రూపాయల చొప్పున మొత్తం 3,135 కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా జమ చేయబడ్డాయని ఆయన తెలిపారు. "నేడు రెండో విడత ఒక్కో రైతు ఖాతాలో 7000 చొప్పున 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో 3,135 కోట్లు జమ చేసిన కూటమి ప్రభుత్వం" అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ పథకం సూపర్ సిక్స్




సూపర్ హిట్ పథకాలలో భాగమేనని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్)తో కలిపి అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. "సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు అన్నదాత ఖాతాలో జమ" అని ఆయన చెప్పారు.దళారుల పాలు చేయకుండా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఉపయోగించాలిరైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంటలు దళారుల చేతిలో మోసపోకూడదని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు (%మీూ్రా%) కొనుగోలు చేసుకోవాలని దేవినేని ఉమామహేశ్వరరావు సూచించారు. ధాన్యం, పెసలు, కందులు వంటి పంటలకు రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్కేలు) మరియు మార్కెట్ యార్డుల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు మోసపోయి దళారుల పాలు చేయొద్దు. ధాన్యం, పెసలు కందులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రైతులు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన పెంచుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక కార్యాలయాలు లేదా ఆర్ఎస్కేలకు వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టనుందని, రైతులు మరింత ఉత్సాహంతో పంటలు పండించాలని ఆయన ప్రోత్సహించారు.

# మూర్ఛ వ్యాధి పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ విజయ

## - లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో - మూర్ఛవ్యాధిపై అవగాహనా సదస్సు




**లక్ష్యం న్యూస్ గుంటూరు**

సాధారణంగా మెదడులో ఉన్న నాడీకణాలు ఒకదానితో ఒకటి ఎలక్ట్రికల్ సిగ్నల్స్ ద్వారా సందేశాలు పంపుతాయి. ఈ ఎలక్ట్రికల్ సిగ్నల్స్ అకస్మాత్తుగా అసాధారణంగా ఎక్కువగానో, నియంత్రణ లేకుండా పెరిగితే మూర్ఛ వస్తుందని లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభినేత్రి డాక్టర్ విజయ తెలిపారు. నేషనల్ ఎపిలేప్సి డే సందర్భంగా బుధవారం లలిత హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎవరికైనా మూర్ఛ వస్తే, వారు తమను తాము గాయపరచుకోకుండా నిరోధించాలని, మూర్ఛ ముగిసే వరకు వారితో ఉండాలని సూచించారు. మూర్ఛ ఐదు నిమిషాల కంటే ఎక్కువసేపు ఉన్నా, ఆ వ్యక్తి ఐదు నిమిషాల కంటే ఎక్కువసేపు స్పందించకపోయినా, మొదటి మూర్ఛ తర్వాత రెండవ మూర్ఛ వస్తే వెంటనే హాస్పిటల్ కు వెళ్లాలని తెలిపారు. అంతేకాకుండా మూర్ఛవ్యాధిలో రకాలు ఉన్నాయన్నారు.జనరలైజ్డ్ సీజర్లు వలన చేతులు కాళ్ళు కొట్టుకోవటం , నురుగు రావటం, స్పృహ కోల్పవటం, నాలుక కొర్రుకొవటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పాక్షిక సీజర్లు మెదడు ఒక భాగంలో ప్రారంభమయ్యే మూర్ఛ ఒక కాలు లేదా చేయి కొట్టుకోవటం లేదా మూతి పక్కకి లాగటం వంటివి జరుగుతుందన్నారు. అబ్సెన్స్ సీజర్లు కాసేపు స్తబ్దుగా ఉండటం, కను రెప్పలు కొట్టుకోవటం , చప్పరించటం వంటివి ఉంటాయని తెలిపారు. అయితే ఈ మూర్ఛ వ్యాధి వల్ల భయపడాల్సిన అవసరం లేదని వాటికి సంబంధించిన వైద్యం అందుబాటులోకి వచ్చిందని ఆమె తెలిపారు.సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డా. వీరమ్మ మాట్లాడుతూ మూర్ఛవ్యాధి కారణాలు చెబుతూ పుట్టుక సమయంలో మెదడుకు గాయాలు, అభివృద్ధి లోపాలు, మెదడు ఇన్ఫెక్షన్లు మెనింజిటిస్, న్యూరో సిస్టిసర్కోసిస్, తల గాయాలు, పక్షవాతం , బ్రెయిన్ ట్యూమర్లు, వారసత్వ కారణాలు వలన రావచ్చని తెలిపారు. ఇప్పుడు మూర్ఛవ్యాధికి అనేక రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎం.ఆర్.ఐ ఎపిలెప్సీ ప్రోటోకాల్ , ఈ.ఈ.జి, కొన్ని జన్యు పరీక్షలు వంటివి చేసి అవసరమైన వారికీ జబ్బు దేనివలన వస్తుందో నిర్ధారించవచ్చునని తెలిపారు.డా. ఉష కిరణ్ మాట్లాడుతూ ప్రాథమిక చికిత్స గురించి వివరించారు. మూర్ఛలు వచ్చిన వ్యక్తిని పక్కకు తిరిగి పడుకోబెట్టాలన్నారు. బిగువైన బట్టలు సడలించాలన్నారు.చుట్టుపక్కల ఉన్న పదునైన లేదా ప్రమాదకర వస్తువులు తొలగించాలని తెలిపారు.డా అజ్మా మాట్లాడుతూ చికిత్సలు గురించి వివరించారు. మందులు క్రమం తప్పకుండా ఎక్కువ సంవత్సరాలు వాడాలన్నారు. మందులే కాకా కొంతమందికి ఎపిలెప్సీ ఆపరేషన్లు అవసరం పడుతుందని,సర్జరీ వలన చాలా మందికి ఉపశమనం కలుగుతుందని తెలిపారు.న్యూరో సైకియాట్రిస్టు డా అజయ్ మాట్లాడుతూ మూర్ఛ వ్యాధి వల్ల ఎదురయ్యే సామాజిక సమస్యలు గురించి తెలిపారు. తదుపరి గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

# సైబర్ భద్రత - క్లిక్ చేసే ముందు ఆలోచించండి

## - థీమ్తో సైబర్ భద్రత అవగాహన సదస్సు

**నరసరావుపేట నవంబర్ 19 (లక్ష్యం న్యూస్)::**

ఎం ఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా సైబర్ భద్రత క్లిక్ చేసే ముందు ఆలోచించండి అనే థీమ్తో గ్రామ యువత, విద్యార్థులు, ప్రజలకు సైబర్ మోసాల నివారణపై విస్తృత అవగాహన కల్పించారు. గ్రామస్తులు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి అద్భుతమైన స్పందన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్, ఓటీపీ షేర్ చేయడం, గోప్యతా సెట్టింగ్స్ వంటి సైబర్ భద్రతా అంశాలపై సరళంగా, ఆచరణాత్మకంగా వివరించారు. ముఖ్యంగా యువత, మహిళలు, విద్యార్థులకు ఆన్లైన్ లావాదేవీలు సురక్షితంగా చేసుకునే విధానాలు, బలమైన పాస్వర్డు సృష్టించడం గురించి ఆసక్తికరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా చేపట్టిన కార్యకలాపాలు "ఆన్లైన్ మోసాల నివారణ" సెషన్ %-% ఇన్ఫోగ్రాఫిక్స్తో కూడిన స్లైడ్స్, ఫిషింగ్ ఈ-మెయిల్స్ సిమ్యులేషన్ ద్వారా ఆచరణాత్మక శిక్షణ అందించారు. సురక్షిత సోషల్ మీడియా ఉపయోగం ప్రైవసీ సెట్టింగ్స్ రోల్-ప్లేలు, చెక్లిస్ట్లతో యువతకు ఆచరణీయ సలహాలు ఇచ్చారు.సైబర్ భద్రతా ర్యాలీ ఓటీపీ ఎవరితోనూ షేర్ చేయొద్దు నకిలి లింకులు




నిజమైన ప్రమాదం నినాదాలతో మెగాఫోన్, ప్లకార్డులతో ఊరేగింపు నిర్వహించారు. యువతకు వ్యక్తిగత కౌన్సెలింగ్ గోప్యతా బూత్లలో సైబర్ భద్రతపై ఒక్కొక్కరికి వ్యక్తిగత సలహాలు, హెల్ప్లైన్ నంబర్లు అందించారు. బలమైన పాస్వర్డ్ సృష్టి అవగాహన పాస్వర్డ్ జనరేటర్ డెమో, "ఉత్తమ పాస్వర్డ్" పోటీలు నిర్వహించి యువతలో ఆసక్తి పెంచారు. ప్రజలకు వివరించిన ముఖ్య అంశాలు ఓటీపీ, పాస్వర్డ్ ఎవరితోనూ షేర్ చేయకూడదు, ఫిషింగ్ లింకులు గుర్తించే విధానం, సోషల్ మీడియాలో ప్రైవసీ సెట్టింగ్స్, బలమైన పాస్వర్డు రూపొందించడం, సైబర్ నేరాలకు సంబంధించిన హెల్ప్లైన్ నంబర్లు (1930/112) కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ "ఒక్క క్లిక్తో జీవితాంతం నష్టపోకూడదు. సైబర్ మోసాల గురించి అవగాహన ఉంటేనే మన డబ్బు, గోప్యత సురక్షితంగా ఉంటాయి అని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్: కె. షాలేం రాజు, ఫ్యాకల్టీ సభ్యులు జె. శంకర్ యాదవ్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు



డి.ఎల్.పి. అజయ్ కుమార్, షేక్ అమీర్, కె. హేమలత, బి. ఉపేంద్ర,నవీన్ అలాగే స్థానిక పోలీసు అధికారులు, బ్యాంక్ సిబ్బంది, గ్రామ నాయకులు, పాఠశాల సిబ్బంది సహకరించారు. గ్రామస్తులు, ముఖ్యంగా యువత ఎన్ ఎస్ ఎస్ యూనిట్-III బృందం చేపట్టిన ఈ సైబర్ భద్రతా కార్యక్రమాన్ని ఎంతో ప్రశంసిస్తూ, ఇలాంటి ఆధునిక కాలానికి అనివార్యమైన కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని కోరారు.

# సాగువిధానాలమార్పుతోనేవ్యవసాయరంగానికి.. రైతాంగానికి లబ్ధి : ప్రత్తిపాటి









-సాగు విధానాలు మార్చి, రైతాంగానికి మేలు చేయాలన్నదే చంద్రబాబు ఆలోచన.

-రైతు సంతోషం కోసమే ఆర్థిక ఇబ్బందుల్ని లక్ష్యపెట్టకుండా ముఖ్యమంత్రి సాగుకు అండగా ఉంటున్నారు.

-పీఎం కిసాన్ - అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట నవంబర్ 19 లక్ష్యం న్యూస్**

సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన అన్నదాతా సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రప్రభుత్వ సాయానికి తోడు అదనంగా ఆర్థికసాయం అందిస్తున్నారని, అప్పులు, వడ్డీలు ఇతరత్రా ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాతలకు న్యాయం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు, కూటమినేతలు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన పీఎం కిసాన్ %-% అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు జమచేశారు. రైతులు అన్నదాతా సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించేలా మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేయించిన ప్రత్తిపాటి వారితో కలిసి కడప జిల్లా పెండ్లిమర్రిలో ముఖ్యమంత్రి పాల్గొన్న అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని కాసేపు వీక్షించారు. రెండో విడత అన్నదాతా సుఖీభవ కింద నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 21,669 మంది రైతులకు 14.13 కోట్లు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సాగువిధానాలు మారితేనే రాష్ట్ర వ్యవసాయరంగం సుదీర్ఘకాలం నిలుస్తుందని, రైతులకు లాభాలు వస్తాయని, ఈ దిశగా ముఖ్యమంత్రి రైతాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దానిలో భాగంగా పంచ (ఐదు) మంత్రాల విధానాన్ని కూటమిప్రభుత్వం రైతాంగానికి పరిచయం చేస్తోందన్నారు.

**ఐదు విధానాలతో అధిక ఆదాయం.. వ్యవసాయరంగ ప్రగతి**

నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాగులో సాంకేతికత వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే 5 విధానాల్ని రైతాంగం అమలుచేసినప్పుడే ఆంధ్రప్రదేశ్ రైతన్నలు మంచి లాభాలు పొందుతారని, రాష్ట్ర వ్యవసాయరంగం వేగంగా ప్రగతిబాట పడుతుందని ప్రత్తిపాటి సూచించారు. సాగుతీరు మారాలి.. అన్నదాత బతుకు మారాలన్నదే చంద్రబాబు లక్ష్యమని, అప్పుడే అన్నిరంగాలకు ధీటుగా రాష్ట్ర వ్యవసాయరంగం ఉజ్వలంగా పురోగమిస్తుందన్నారు.

**చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలను ఏపీవైపు చూసేలా చేసింది**

విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలు, కంపెనీలను రాష్ట్రం వైపు చూసేలా చేసిందన్న ప్రత్తిపాటి, 13 లక్షల కోట్లకు మించిన పెట్టుబడుల ఆకర్షణతో 16లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనకు బీజం పడిందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు, సంస్థలతో చేసుకున్న ఒప్పందాల్లో ప్రతి జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం, 3 ప్రాంతాల్లో సమానంగా పెట్టుబడులు పెట్టేలా చూడటం జరిగిందన్నారు. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం వేగంగా ప్రగతి సాధిస్తోందని, ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా విశ్వసించినప్పుడే ఏపీ దేశానికే తలమానికంగా నిలుస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పుడే అన్నివర్గాల ప్రజల భవిష్యత్ బాగుంటుం దన్నారు. విషప్రచారంతో కూటమిప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వైసీపీ, జగన్ ఆలోచనల్ని ప్రజలు నిర్ద్వందంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ అధ్యక్షులు అంబటి సోంబాబు, కందుల రమణ, ఇనగంటి జగదీష్, కూటమి ముఖ్య నాయకులు, అగ్రికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసం నుండి వికాసం వైపురైతన్నకు భరోసా దక్కింది విప్ తంగిరాల సౌమ్య





**నందిగామ నవంబర్ 19 లక్ష్యం న్యూస్**

నందిగామలో 30 వేల రైతు కుటుంబాల ఖాతాల్లో రూ. 20.42 కోట్లు జమ 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి, 'సూపర్ హిట్' సాధించిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ఉద్ఘాటించారు. నందిగామ పట్టణం, బాబు జగజీవన్ రామ్ భవనంలో బుధవారం ఘనంగా జరిగిన 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ: వాగ్దానం కాదు, వాస్తవం! ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రైతు లేనిదే రాష్ట్రం లేదు అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. నిధుల విడుదల వివరాలు: ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ. 3,135 కోట్లు జమ చేయబడ్డాయి.

– నందిగామ ఘన విజయం: నందిగామ నియోజకవర్గంలో నేరుగా 30,216 రైతు కుటుంబాలకు ఏకంగా రూ. 20.42 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసి, ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది.

– మొదటి విడత: గత ఆగస్టు 2న మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా రూ. 3,174 కోట్లు జమ చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు.

"ప్రస్తుతం ఉన్న ఆర్థిక సంక్షోభాల మధ్య కూడా కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణాలు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆటో సోదరులకు ఆర్థిక సహాయం వంటి అన్ని హామీలను నెరవేర్చింది," అని సౌమ్య పేర్కొన్నారు. గత పాలనలో రైతులు పూర్తిగా మోసపోయారని, వారి కష్టాలను ప్రభుత్వం నేరుగా గమనిస్తోందని ఆమె తెలిపారు. క్షేత్ర స్థాయి పర్యవేక్షణ: ఇటీవల అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను తాను పరిశీలించానని, రైతుల ప్రతి సమస్యకు త్వరితగతిన ప్రభుత్వ సానుకూల స్పందన వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల సంక్షోభాలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కార్యక్రమ ఉద్దేశం: కేవలం సహాయం కాదు, ఆత్మవిశ్వాసం

ఈ కార్యక్రమం కేవలం ఆర్థిక సహాయం అందించడానికే కాకుండా, వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికత ప్రకృతి సేద్యం, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతులు లాభాల బాట పట్టేలా అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక రైతులలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, తమకు అండగా ప్రభుత్వం ఉందనే భరోసా కలిగిందని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, తెదేపా మండల/పట్టణ పార్టీ అధ్యక్షులు, ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నేతలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఎస్‌బీఐ రుణ వితరణ మహోత్సవం





– 5,555 మంది లబ్ధిదారులకు రూ. 118 కోట్ల రుణాలు

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట నవంబర్ 19 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకాంక్ష మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన భారీ రుణ వితరణ కార్యక్రమంలో 5,555 మంది లబ్ధిదారులకు గాను మొత్తం రూ.118 కోట్ల రుణాలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. స్థానిక భువనచంద్ర టౌన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌బీఐ డీజీఎం సురేష్ ప్రభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం ప్రకారం ప్రజలందరూ ఆర్థికంగా స్వావలంబన పొందాలి. ముఖ్యంగా మహిళలు తమ స్వశక్తిపై వ్యాపారాలు ప్రారంభించి, అభివృద్ధి చెందాలి. ఈ నేపథ్యంలో ఎలాంటి వ్యక్తిగత షూరిటీ లేకుండానే బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. నరసరావుపేట లోనే రూ.118 కోట్ల రుణాలు పంపిణీ కావడం ఎంతో ఆనందదాయకం. ఈ అవకాశాన్ని ప్రతి మహిళా, ప్రతి యువకుడు సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంయుక్త ఆలోచన మేరకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఇలాంటి రుణ వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గతంలో బ్యాంకర్లను సమావేశపరిచి, ప్రజల దగ్గరకు వెళ్లి రుణాలు అందించాలని సూచించాం. ఆ దిశగా ఎమ్మెల్యే అరవింద బాబు అద్భుతంగా సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు" అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ అధికారులు వివిధ రకాల రుణ పథకాలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌బీఐ డీజీఎం సురేష్ ప్రభు, రీజినల్ మేనేజర్ పి. రవికుమార్ తదితరులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. "ప్రతి ఇంటా ఒక వ్యాపారవేత్త" అనే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాన్ని సాకారం చేసేందుకు నరసరావుపేట నియోజకవర్గం మరోమారు ఆదర్శంగా నిలిచింది.

# అన్నదాత సాగుకు సుఖీభవ సాయం

## – అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల ఇంచార్జ్ కారంపూడి : నవంబర్ 19 ( లక్ష్యం న్యూస్ )**

రైతన్న సాగుకు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాల ద్వారా పెట్టుబడి సాయం అందిస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ రెండో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ అనుబంధ స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ప్రతినిధులు ఏర్పాటు చేసిన గో – ఆధారిత ప్రకృతి వ్యవసాయం మోడల్ ను సందర్శించారు. వేదికపై నియోజకవర్గ వ్యాప్తంగా 38 వేల 923 మంది రైతులకు రూ. 26 కోట్ల, 8 లక్షల నగదు చెక్కును రైతులకు అందజేశారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రైతు సంక్షేమ పథకాలను గాలికొదిలేసి, రైతాంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తుల నిధులు అంటూ రైతులను మోసం చేసిన జగన్.. వారి ఆత్మహత్యలకు కారకులయ్యారని విమర్శించారు. ధాన్యం, ప్రతి కొనుగోలు విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ, తక్షణమే రైతు ఖాతాలో నగదు జమ చేస్తూ కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులను ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అండర్ 19 క్రీడాల్లో

## రాష్ట్ర ప్రధమ స్థానం సాధించిన మాచర్ల కృష్ణవేణి విద్యార్థి



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 19 ( లక్ష్యం న్యూస్)**

మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి కళాశాల నందు రాష్ట్ర అండర్ 19 కబడ్డీ క్రీడల్లో రాష్ట్ర స్థాయి ప్రధమ స్థానం సాధించిన విద్యార్థి ముటుకూరి అశోక్ ను కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కృష్ణవేణి మరియు ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య గారు సభ అధ్యక్షతన స్వీకరించడం జరిగింది. ప్రిన్సిపల్ గారు విద్యార్థి దశలో ఎటువంటి జీవన ప్రమాణాలను పాటించాలో విద్యార్థులకు వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం నందు కళాశాల డైరెక్టర్స్ గుమ్మడి సుబ్బారావు గారు, చిక్కాల శ్రీనివాసరావు గారు మరియు బోధన మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# శ్రీవారి పరకామణి కేసులో ప్రధాన సాక్షి

## విజిలెన్స్అధికారిచంపిన వారిని అరెస్ట్ చేయండి





**తొరలికొండ నవంబర్ 19 ( లక్ష్యం న్యూస్)**

తిరుపతి విజిలెన్స్ అధికారిగా పనిచేసిన సిఐ సతీష్ కుమార్ ను చంపిన విషయం అందరికీ తెలిసిన విషయమే జరిగి ఐదు రోజులవుతున్న ఇప్పటికీ చంపిన దోషులను పట్టుకోకుండా కాలయాపన జరుగుతుంది కాబట్టి ఈరోజు రాష్ట్ర టిడిపి ఆఫీస్ నందు. మరియు డిజిపి ఆఫీస్ నందు మెమోరాండం సమర్పించి దోషులను వెంటనే పట్టుకొని ఈ కేసు త్వరగా దర్యాప్తు చేయాలని వారి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కూటమి ప్రభుత్వం చేపట్టాలని ఒక నిజాయితీ గల ఆఫీసర్ని అతి దారుణంగా చంపేసి ఆ కేసును తారుమారు చేయుటకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈ కేసు సిబి సిఐడి కి అప్పగించి ఆ కుటుంబానికి జరిగిన తగు న్యాయం చేయాలని రాష్ట్ర కుమ్మరి యువజన విభాగం నుండి మంగళగిరి డిజిపి కి మెమోరాండం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు సుమన్. ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు. నందిగామ నియోజకవర్గ శాలివాహన కమ్యూనిటీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. తొగటి నరేంద్ర. మరియు జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు

# కార్తీక మాసం శివుడు విష్ణువులకు అత్యంత ప్రీతికరమైన పవిత్ర మాసం

**చిలకలూరిపేట నవంబర్ 19 లక్ష్యం న్యూస్**



కార్తీక మాసం అనేది శివుడు, విష్ణువులకు అత్యంత ప్రీతికరమైన, పవిత్రమైన మాసం. ఈ మాసంలో చేసే స్నానాలు, దానాలు, జపాలు, దీపారాధన, వనభోజనాలు వంటివి జన్మజన్మల పాపాలను తొలగించి, పుణ్యాన్ని ప్రసాదిస్తాయని నమ్మకం. కార్తీక పౌర్ణమి రోజున చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసి ఉంటాడు, కాబట్టి ఈ మాసానికి ఆ పేరు వచ్చింది. కార్తీక మాసం విశిష్టతపవిత్రత: కార్తీక మాసంలో చేసే పూజలు, వ్రతాలు విశేష ఫలితాలనిస్తాయి. ఈ మాసానికి సమానమైన మాసం మరొకటి లేదని పురాణాలు చెబుతున్నాయి. శివకేశవులకు ప్రీతి: ఈ మాసం శివుడు, విష్ణువులిద్దరికీ అత్యంత ప్రీతికరమైనది. వ్రతాలు, స్నానాలు: ఈ మాసంలో చలికాలంలో తెల్లవారుజామునే నదిలో స్నానం చేయడం, దీపాలు వెలిగించడం, ఉపవాసాలు ఉండటం వంటివి ముఖ్యమైన ఆచారాలు. దీపారాధన: ఈ మాసంలో దీపారాధనకు చాలా ప్రాధాన్యత ఉంది. సాయంత్రం దీపం వెలిగించడం వల్ల చుట్టూ ఉన్న వాతావరణం పవిత్రం అవుతుందని నమ్ముతారు. కార్తీక పౌర్ణమి: కార్తీక మాసంలో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. కార్తీక ఏకాదశి: కార్తీక ఏకాదశి రోజున ఉపవాసం ఉండి విష్ణువును పూజించడం, రాత్రి జాగరణ చేయడం అత్యంత విశిష్టమైనది. కార్తీక అమావాస్య (మాసం ముగింపు): నవంబర్ 20, 2025. కార్తీక మాసం ముగింపు రోజున (అమావాస్య), నెల మొత్తం చేసిన సత్కర్మల ఫలితాన్ని పరిపూర్ణం చేసుకోవడానికి భక్తులు ప్రత్యేక పూజలు, దీపారాధనలు చేస్తారు. ఈ రోజున చేసే దానధర్మాలకు మరియు పూజలకు విశేష ప్రాధాన్యత ఉంటుంది. కార్తీక మాసం చివరి రోజున తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు కుటుంబ సభ్యులతో కలిసి సాక్షి గణపతి దేవాలయంను ముందుగా దర్శించుకుని అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO